

అభివాదం చేస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘాల నేతలు

గ్రేటర్‌లో కల్లు కాంపౌండ్ల మూసివేతకు కుట్ర

- తెలంగాణ గౌడ సంఘాల నేతలు

పంజాగుట్ట, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్‌లో కల్లు గీత వృత్తి, కాంపౌండ్లను మూసివేతకు కుట్ర జరుగుతోందని తెలంగాణ గౌడ సంఘాల నేతలు ఆరోపించారు. గ్రామానికో మద్యం దుకాణాన్ని తెర వాలని ప్రభుత్వం చూస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘాల సమన్వయ వేదిక ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ గౌడ ఐక్య సాధన సమితి, కల్లు దుకాణాల సాధన సమితి అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ సమావేశంలో మాట్లాడుతూ జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని, ఈ నెల 18న ఆయన జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్‌పై పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో అనధికారికంగా మూసేసిన కల్లు దుకాణాలను 10 రోజుల్లో తెరిపించాలని, లేదంటే ఉమ్మడి జిల్లాల్లో యాత్ర చేస్తామని అన్నారు. ఇందిరా పార్కు వద్ద వేల మందితో మహా ధర్నా, లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయించింది.

నీట్ పరీక్ష కేంద్రాల వద్ద ఆంక్షలు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం ఎంబీఈఎంఎస్, నీట్ పీజీ పరీక్షలు జరగనున్న సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద ఆంక్షలు అమలులో ఉంటాయని రాచకొండ కమిషనర్ ఓ ప్రకటనలో తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో 200 మీటర్ల పరిధిలో ఐదుకంటే ఎక్కువ మంది గుమిగూడటం, సమావేశాలు నిర్వహించడం చేయకూడదని తెలిపారు.

యూపీఎస్సీ పరీక్షలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్‌లో ఆదివారం జరిగే యూపీఎస్సీ పరీక్షలకు గ్రేటర్‌ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుందని గ్రేటర్ ఆర్టీసీ ఈడీ రాజశేఖర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు జరిగే పరీక్షలు రాసే అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా సర్వీసులు నడుపుతామని తెలిపారు. బస్టాండ్లు, ముఖ్య పాయింట్లలో ఆర్టీసీ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. బస్సుల సమాచారం కోసం కోఠి - 9959226160, రేతిఫైల్ బస్‌స్టేషన్ - 9959226154లో సంప్రదించాలని పేర్కొన్నారు.



వెంకట సుబ్బారావుకు పురస్కారం ప్రదానం చేస్తున్న దత్తాత్రేయ, తదితరులు

నిస్వార్థ ప్రజాసేవకు ప్రతీక పింగళి వెంకయ్య

చిక్కడపల్లి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య నిస్వార్థ ప్రజాసేవకు ప్రతీక అని హరియాణా రాష్ట్ర పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. వంశీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో శనివారం త్యాగరాయగానసభలో నిర్వహించిన కార్యక్రమంలో పింగళి వెంకయ్య 148వ జయంతి సందర్భంగా గోవిందరాజు వెంకట సుబ్బారావుకు పింగళి వెంకయ్య వంశీ జాతీయ పురస్కారాన్ని ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బండారు దత్తాత్రేయ మాట్లాడారు. భూదాన ఉద్యమంలో మద్యపాన నిషేధం అమలు కోసం ఉద్యమించిన వెంకట సుబ్బారావు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కేవీ రమణాచారి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పింగళి వెంకయ్య మనువడు నరసింహం, వంశీ రామరాజు, సాహితీ కిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, సాహితీవేత్త డా.సుధాదేవి తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్య పరిస్థితుల్లో విద్యార్థుల హాజరుపై కఠినంగా ఉండొద్దు

- గీతాంజలి ఇంజనీరింగ్ కాలేజీకి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల అనారోగ్య కారణాలను, అందుకు సంబంధించిన ఆధారాలను పరిగణనలోకి తీసుకుని హాజరుశాతంపై నిర్ణయం తీసుకోవాలని ఇంజనీరింగ్ కాలేజీని హైకోర్టు ఆదేశించింది. తీవ్ర అనారోగ్యం వల్ల విద్యార్థుల హాజరు శాతం తగ్గితే కఠినంగా వ్యవహరించరాదని పేర్కొంది. తాను ఇంజినీరింగ్ మూడో సంవత్సరం (2024-25) సెకండ్ సెమిస్టర్ పరీక్షలు రాయకుండా కాలేజీ సర్క్యులర్ జారీ చేయడాన్ని సవాల్ చేస్తూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసరలోని గీతాంజలి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్)కి చెందిన బీటెక్ (సీఎస్ఈ) విద్యార్థిని కొండపర్తి మాన్విత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.శరత్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపు న్యాయవాది టి.శ్రీకాంత్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. పరీక్ష రుసుము వసూలు చేసిన కాలేజీ, ఆమె అనారోగ్య కారణాలను, వైద్య సర్టిఫికెట్లను పరిగణనలోకి తీసుకోలేదన్నారు. పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినా పట్టించుకోకుండా 65 శాతం హాజరు లేదని 49 శాతమే ఉందంటూ పరీక్షలకు అనుమతించడం లేదని పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. ఆమెకు వ్యతిరేకంగా కాలేజీ జారీ చేసిన సర్క్యులర్‌ను కొట్టివేసింది. పరీక్షలు రాసేందుకు అనుమతించాలని కాలేజీకి, ఉన్నత విద్యాశాఖ అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది.

ఆపరేషన్ ముస్కాన్‌లో

3,853 మంది పిల్లలను రక్షించిన పోలీసులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా సైబరాబాద్, రాచకొండ కమిషరేట్‌ల పరిధిలో 3,853 మంది పిల్లలను పోలీసులు రక్షించారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 1,374 మంది చిన్నారులను కాపాడారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 11 టీములుగా ఏర్పడిన అధికారులు 1,328 మంది బాలురు, 46 మంది బాలికలను కాపాడారు.

రాచకొండ కమిషరేట్ పరిధిలో పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించిన అధికారులు 2,479 మంది చిన్నారులను వెట్టి నుంచి కాపాడారు. బాలలను పనుల్లో పెట్టుకున్న 530 మందిపై కేసులు నమోదు చేశారు. కాపాడిన చిన్నారుల్లో 2,353 మంది బాలురు, 126 మంది బాలికలు ఉన్నారు. చిన్నారులను వెట్టి చాకిరీ నుంచి కాపాడిన అధికారులను రాచకొండ సీపీ సుధీర్‌బాబు అభినందించారు.

అమీర్‌పేటలో కూల్చివేతలకు హైడ్రా యత్నం

- అడ్డుకున్న స్థానికులు



నాలాపై టెంట్ వేసుకుని నిరసన తెలుపుతున్న సిక్కులు

అమీర్‌పేట, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): అమీర్‌పేట గురుద్వార సమీపంలోని నాలాపై ఉన్న పార్కింగ్‌ను కూల్చివేసేందుకు జీహెచ్‌ఎంసీ అసిస్టెంట్ సిటీ ప్లానర్, హైడ్రా సిబ్బంది పోలీసులతో రావడాన్ని స్థానికులు, గురుద్వార అధ్యక్షుడు దర్శన్ సింగ్ అడ్డుకున్నారు. శనివారం సత్యం టాకీస్ నాలా వద్దకు అధికారులు వచ్చారన్న విషయం తెలుసుకున్న సిక్కులు పెద్ద ఎత్తున తరలివచ్చి అధికారులతో వాగ్వాదానికి దిగారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. అనంతరం దర్శన్ సింగ్ మాట్లాడుతూ అమీర్‌పేటలోని గురుద్వారకు సంబంధించిన పార్కింగ్ స్థలాన్ని జీహెచ్‌ఎంసీ, హైడ్రా అధికారులు తొలగించే ప్రయత్నం చేయడం దారుణమన్నారు. ఇది ఒక మతాన్ని కించపర్చడమేనని, గతంలో గురుద్వారకు పార్కింగ్ లేని కారణంగా స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ చొరవ తీసుకుని స్థలాన్ని కేటాయించారని, ఇక్కడ సిక్కు సోదరులే కాకుండా అన్ని మతాల వాళ్లు తమ వాహనాలను పార్కింగ్ చేస్తారని తెలిపారు. తక్షణమే కూల్చివేతలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

ఎన్నికలప్పుడే రాజకీయాలు : తలసాని



వ్యాయామశాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని

అమీర్‌పేట, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో మాత్రమే తాను రాజకీయాలు ఆలోచిస్తానని, ఆ తర్వాత అభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారంపై శ్రద్ధ చూపుతానని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బల్కంపేట ప్రశాంత్ కాలనీలోని శ్రీ వీర హనుమాన్ వ్యాయామశాలకు దాతల సహకారంతో రూ.10 లక్షల విలువైన పరికరాలను అందజేశారు. దాతలు గౌతమ్, వెంకటరాజు, శ్రీహరి, సుబ్బరాజు, అనంతరెడ్డి, సుభాష్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి తదితరులను తలసాని సన్మానించారు. అనంతరం తలసాని మాట్లాడుతూ 2014లో తాను సనత్‌నగర్‌కు వచ్చిన తర్వాతనే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించానన్నారు. కార్యక్రమంలో వ్యాయామశాల నిర్వాహకులు రాజేశ్వర్, భిక్షపతి, బీఆర్ఎస్ అమీర్‌పేట, సనత్‌నగర్ డివిజన్ అధ్యక్షులు హన్మంతరావు, బాల్‌రెడ్డి, నాయకుడు సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ కార్పొరేటర్‌కు పరామర్శ

అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి స్వల్ప అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. తలసాని పరామర్శించారు. వైద్యం గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

బోరబండలో ఆమ్ ఆద్మీ పార్టీ దీక్ష భగ్నం

బోరబండ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): బోరబండ బలహీనవర్గాల కాలనీలో ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) ఆధ్వర్యంలో శనివారం నిర్వహించ తలపెట్టిన దీక్ష భగ్నమైంది. నాలాల నిర్మాణ పనుల కోసం తవ్విన గుంతలను నాలుగు నెలలు దాటుతున్నా పూడ్చక పోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, స్థానిక ఉర్దూ మీడియం పాఠశాలలో టాయిలెట్లు దారుణంగా ఉన్నాయని, ఆర్వో ప్లాంట్ పాడైందని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమ్ ఆద్మీ పార్టీ సెంట్రల్ జోన్ సభ్యుడు విజయ్ మల్లంగి బలహీనవర్గాల కాలనీలో దీక్ష చేసేందుకు సమస్యల ఫొటోలు, నినాదాలు రాసిన ప్లకార్డులతో శనివారం వచ్చారు. పెండింగ్‌లో ఉన్న నాలాల వద్దకు చేరుకున్న ఆప్ ప్రతినిధులను స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. పనులు కొనసాగుతున్నాయని, వర్షాల వల్ల ఆలస్యమైందంటూ ఆప్ ప్రతినిధులతో వాగ్వాదానికి దిగారు. అనుమతి లేకుండా దీక్ష ఎలా చేస్తారంటూ బోరబండ పోలీసులు కూడా అభ్యంతరం తెలిపారు. శాంతిభద్రతల సమస్య తలెత్తే అవకాశం ఉంటుందని, త్వరగా వెళ్లిపోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆప్ సెంట్రల్ జోన్ సభ్యుడు విజయ్ మల్లంగి మాట్లాడుతూ పనులు ఆలస్యమై ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కరువై విద్యార్థులు నానా అవస్థ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆప్ తెలంగాణ కో-ఆర్డినేటర్ డా. దిడ్డి సుధాకర్, పూర్వ కన్వీనర్ రాముగౌడ్, హేమ జిల్లోజీ, అఫ్ష సలామ్, హైదర్, జావెద్ షరీఫ్, రాకేశ్, అహ్మద్, అబ్బాస్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధులు



వర్షాకాలం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్‌రెడ్డి, కాలనీవాసులు

ఆరోగ్యంపై పరిసరాల ప్రభావం

ఎర్రగడ్డ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యంపై పరిసరాల ప్రభావం ఉంటుందని పరిసరాల పరిశుభ్రతకు ప్రజలందరూ సహకరించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు నగరంలోని పలు ప్రాంతాల్లో జూలై 29వ తేదీ నుంచి ఆగస్టు 8వ తేదీ వరకు వర్షాకాలం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏరియా శానిటరీ సూపర్‌వైజర్ వీరగిరి, రాజీవ్ నగర్ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు పీఎస్‌జీ కృష్ణశర్మ, కార్యవర్గ సభ్యులు ఎన్.భుజంగరావు, రిటైర్డ్ డీఎస్‌పీ సుదర్శన్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం రాజీవ్‌నగర్ కాలనీలో వర్షాకాలం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల నివారణకు నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త పడాలని సూచించారు.

జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన




జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభించిన సుశీల బొకాడియా

బంజారాహిల్స్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ .12లోని కళింగ కల్చరల్ హాల్లో ఏర్పాటైన జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన -2025ను సోషలైట్ సుశీల బొకాడియా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో పట్టు, హ్యాండ్‌లూమ్ వస్త్రోత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని అన్నారు. ఈ ఉత్పత్తులకు నేటికీ వన్నె తగ్గలేదని, నేటి తరం యువత కూడా హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారని అన్నారు. నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ వరకు కొనసాగుతున్న ప్రదర్శనలో దేశంలోని 14 రాష్ట్రాల నుంచి చేనేతకారులు, చేతిపని బృందాలు తమ సిల్క్, హ్యాండ్‌లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 75 వేల రకాల వస్త్రోత్పత్తులను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.

ముదిరాజ్‌లను బీసీ-ఏలోకి మార్చాలి

పంజాగుట్ట, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): అత్యధిక జనాభా ఉన్న ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ-డీ నుంచి బీసీ-ఏ గ్రూపులోకి మార్చాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ముదిరాజ్ జేఏసీ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్‌లకు జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలని వివిధ రాజకీయ పార్టీలను డిమాండ్ చేసింది. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జేఏసీ చైర్మన్ పోల్కం లక్ష్మీనారాయణ ముదిరాజ్ అధ్యక్షతన ముదిరాజ్‌ల డిమాండ్లపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. సమావేశంలో జేఏసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి అల్లంపల్లి రామకోటి, నాయకులు గోవర్దన్ ముదిరాజ్, చిన్నరామస్వామి, పిట్ల నాగేశ్ ముదిరాజ్, గుండ్లపల్లి శ్రీనివాస్ ముదిరాజ్, కోట్ల పుష్పలత ముదిరాజ్, పిట్టల నర్సయ్య, బి.వెంకట్ ముదిరాజ్, ఉప్పరి నారాయణ, జి.కిష్టన్న ముదిరాజ్, వెంకటేష్, గుండ్లపల్లి శ్రీనివాస్, జి.మల్లేశ్, ఆర్.భూపతి పాల్గొన్నారు.

రాష్ట్ర హాకీ టోర్నమెంట్ విద్యుత్‌సౌధ జట్టు కెప్టెన్ ఎంపిక



డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

ఎర్రగడ్డ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్‌లో జరిగే రాష్ట్ర హాకీ టోర్నమెంట్‌కు హైదరాబాద్ విద్యుత్‌సౌధ జట్టు కెప్టెన్‌గా డాక్టర్ కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి వ్యవహరిస్తారని స్పోర్ట్స్ అధికారి ఎన్.జగన్నాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ట్రాన్స్‌కో అండ్ డిస్కం ఇంటర్ సర్కిల్ హాకీ టోర్నమెంట్‌కు ఎంపికైన 16 మందిని ఆయన అభినందించారు. ఈ టోర్నమెంట్ నిజామాబాద్‌లో ఆగస్టు 4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు.

నేడు బోరబండలో ఉచిత వైద్యశిబిరం

బోరబండ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): అక్సరీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బోరబండ సైట్-1 కాలనీ అక్సరీ మసీదు ప్రాంగణంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. రెనోవా హాస్పిటల్స్ సహకారంతో నిర్వహించే ఈ వైద్యశిబిరంలో వైద్యులు రోగులను పరీక్షించి మందులను ఉచితంగా అందజేస్తారని సొసైటీ అధ్యక్షుడు ఎండీ జహంగీర్ తెలిపారు. బీపీ, ఈసీజీ తదితర పరీక్షలు ఉచితంగా చేస్తారని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 9848481043, 95533 20906లో సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

త్రివేణి ప్రచురణ ట్రస్టు శతజయంతి

పంజాగుట్ట, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): భారత దేశ తొలితరం భాష, సాంస్కృతిక, చారిత్రక, సామాజిక అంశాలపై నాటి ఉద్దండులైన ఎందరో ప్రముఖ పాత్రికేయులకు త్రివేణి ప్రచురణ ట్రస్టు నెలవై ఉన్నదని ది త్రివేణి ఫౌండేషన్ చైర్మన్ ప్రొఫెసర్ శ్రీధర్‌మూర్తి అన్నారు. 2027 నవంబర్ 14, 15వ తేదీల్లో నగరంలో త్రివేణి శతజయంతి వేడుకలను వైభవోపేతంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. శతజయంతి కార్యక్రమాల వివరాలను శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన వెల్లడించారు. 1927లో ప్రారంభమైన ప్రచురణ సంస్థ ఆధ్వర్యంలో 97 సంవత్సరాలుగా దాదాపు 500కు మించి త్రివేణి జర్నల్స్ వెలువడ్డాయని, వాటిలో అరవిందో, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ, జవహర్‌లాల్ నెహ్రూ, జిడ్డు కృష్ణమూర్తి, పట్టాభి సీతారామయ్య, డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ఇంకా ఎందరో మహానుభావులు రాసిన వ్యాసాలు ఈ సంచికలలో ఉన్నాయని తెలిపారు. ఎంతోమంది పాత్రికేయులను పత్రికా రంగానికి పరిచయం చేసిందని తెలిపారు. కోలవెన్ను రామకోటేశ్వరరావు ప్రారంభించిన ఈ పత్రికను బావరాజు నరసింహారావు, ప్రొఫెసర్ ఐ.వి.చలపతి రావు ప్రధాన సంపాదకులుగా దీర్ఘకాలం పని చేశారని, గడిచిన 25 సంవత్సరాలుగా త్రివేణి పత్రిక ప్రచురణల బాధ్యతను తాను నిర్వహిస్తున్నానని తెలిపారు. అమూల్యమైన వ్యాసాలతో ప్రారంభమైన తొలి సంచిక నుంచి నేటి వరకు డిజిటలైజ్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రధానంగా యువతను ప్రభావితం చేసే అంశాలపై ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఫౌండేషన్ కార్యదర్శి రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

17న వినాయక్ నగర్ ఎన్నికలు

బోరబండ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): రహ్మత్ నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్ వినాయక్ నగర్ బస్తీ సంక్షేమ సంఘం ఎన్నికలు 17న జరగనున్నాయి. రెండేళ్లకు ఒకసారి నిర్వహించాల్సిన ఎన్నికలు నాలుగేళ్లుగా జరగలేదు. బస్తీ పెద్దలంతా కలిసి సర్వసభ్య సమావేశంలో ఎన్నికలు నిర్వహించాలని తీర్మానించారు. ఈ మేరకు ఎన్నికల అధికారులు శనివారం షెడ్యూల్‌ను ప్రకటించారు. ఈనెల 11, 12వ తేదీల్లో ఉదయం అభ్యర్థుల నామినేషన్, 12న మధ్యాహ్నం నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. 17న ఉదయం 7:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు జరుగుతాయని, ఫలితాలు అదే రోజు ప్రకటిస్తామని చెప్పారు. వినాయక్ నగర్ బస్తీలో మొత్తం 902 ఓట్లు ఉన్నాయి.

చికిత్స పొందుతూ..

గుర్తు తెలియని వ్యక్తి మృతి



గుర్తు తెలియని మృతదేహం

పంజాగుట్ట, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందాడు. పంజాగుట్ట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల 31న ఎర్రమంజిల్ రెడ్‌రోజ్ హోటల్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి స్పృహ తప్పి పడి ఉన్నాడని స్థానికులు 100కు సమాచారం ఇచ్చారు. పంజాగుట్ట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వ్యక్తిని గాంధీ ఆస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో అతడు శనివారం మృతిచెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు సమాచారం అందించాలని ఎస్ఐ పి.ప్రదీప్ సూచించారు.



మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం ఇస్తున్న నర్సింగరావు తదితరులు

గిరిజనులకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించండి

బంజారాహిల్స్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): గిరిజనులకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని కోరుతూ ఫిలింనగర్ 18 బస్తీల సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు శనివారం మంత్రుల నివాస ప్రాంగణంలో రాష్ట్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు మామిడి నర్సింగరావు మాట్లాడుతూ ఖైరతాబాద్ నియజకవర్గం జూబ్లీహిల్స్ డివిజన్‌లో 160 మంది అర్హులైన వారి జాబితాను గతంలో రెవెన్యూ అధికారులు గుర్తించారని చెప్పారు. వీరందరికీ పక్కా గృహాలు నిర్మించేలా చొరవ తీసుకోవాలని మంత్రిని కోరారు. అలాగే, ఫుట్‌పాత్ వ్యాపారాలను ట్రాఫిక్, జీహెచ్‌ఎంసీ అధికారులు తొలగిస్తూ పేదలను ఇబ్బంది పెడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కాంగ్రెస్ నాయకులు కాటూరి రమేష్, భాస్కర్, శివ, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.



విజయదుర్గను సన్మానిస్తున్న హరిబాబు

ఏపీ కానిస్టేబుల్‌కు సన్మానం

అమీర్‌పేట, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో ఎస్ఆర్‌నగర్‌లోని ఓ హాస్టల్లో ఉంటున్న తూర్పు గోదావరి జిల్లాకు చెందిన విజయదుర్గ కానిస్టేబుల్‌గా ఎంపికైంది. నాలుగేళ్లుగా ఇక్కడే ఉంటూ ఎస్ఆర్‌నగర్ గ్రంథాలయంలో పోటీ పరీక్షల పుస్తకాలను చదివింది. దీంతో లైబ్రేరియన్ హరిబాబు ఆమెకు శాలువా కప్పి శనివారం సన్మానించారు. కార్యక్రమంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.

వాటర్‌బోర్డు వెబ్‌సైట్‌లో సాంకేతిక సమస్యలు పరిష్కారం

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): వాటర్‌బోర్డు వెబ్‌సైట్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యలు పరిష్కారమయ్యాయి. ఆన్‌లైన్ సేవలన్నీ శుక్రవారం రాత్రి నుంచే అందుబాటులోకి వచ్చాయి. స్టేట్ డాటా సెంటర్‌లో ఏర్పడిన సాంకేతిక లోపంతో వాటర్‌బోర్డులో ఆన్‌లైన్ సేవలు గురువారం సాయంత్రం నుంచి స్తంభించిన విషయం విదితమే. ప్రస్తుతం ఆన్‌లైన్ సేవలన్నీ పునరుద్ధరించడంతో నీటి ట్యాంకర్ల బుకింగ్, డెలివరీ, నీటిబిల్లుల చెల్లింపులు, నల్లా కనెక్షన్ల దరఖాస్తులు యథాతథంగా కొనసాగుతున్నాయి.

ఫాంహౌస్‌కు పరిమితమైన కేసీఆర్: సాయికుమార్

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ప్రతిపక్ష నేతగా బాధ్యతలను విస్మరించిన కేసీఆర్ ఫాంహౌస్‌కు పరిమితమయ్యారని రాష్ట్రఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఆరోపించారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ప్రతినెలా రూ. 2.75 లక్షలచొప్పున గడిచిన 18 నెలల కాలంలో రూ.49.5 లక్షలు తీసుకున్నారని పేర్కొన్నారు. శనివారం గాంధీభవన్‌లో సాయికుమార్ విలేకరులతో మాట్లాడారు. 18 నెలల కాలంలో కేసీఆర్ ఒకే ఒక్క రోజు అసెంబ్లీ ముఖం చూశారని అన్నారు. కనీసం వచ్చే అసెంబ్లీ వర్షాకాల సమావేశాలకైనా కేసీఆర్ హాజరై ప్రతిపక్ష నాయకునిగా పాత్ర పోషిస్తారని ఆశిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

మెడికల్ అడ్మిషన్లలో జీవో.33ను అమలు చేయాలి

పంజాగుట్ట, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మెడికల్ అడ్మిషన్లలో స్థానికత కోసం తీసుకొచ్చిన జీవో.33ను తప్పనిసరిగా అమలు చేయాలని తెలంగాణ మెడికల్ అడ్మిషన్స్ కోసం ఎదురు చూస్తున్న నీట్ రాసిన పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విద్యార్థుల తల్లిదండ్రులు పి.రమేష్ కుమార్, బి.అంజయ్య, ఎం.ఎస్.ఎన్.చారి, ఆర్.మధు, జి.ఎస్.హనుమంతరావు, తదితరులు మాట్లాడారు. దాదాపు 120కి పైగా తెలంగాణ విద్యార్థులకు రావాల్సిన మెడికల్ సీట్లు తెలంగాణేతరులు పొందారని తెలిపారు. సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు మహేశ్, ఆర్.నరేందర్ రెడ్డి, డి.సంధ్య, బి.శ్రీనివాస్‌రెడ్డి, టి.ఉమేశ్ కుమార్, అనిల్ కుమార్, విష్ణు, ఉమేష్ కుమార్, రాంప్రసాద్, ఓంప్రకాశ్ పాల్గొన్నారు.

స్పీడ్ బ్రేకర్లు వేయాలి

పంజాగుట్ట, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): వెంగళరావునగర్ కాలనీలోని ప్రధాన, అంతర్గత రహదారులు, చౌరస్తాలో వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు స్పీడ్ బ్రేకర్లు వేయాలని వెంగళరావునగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ వీవీ రవిశేఖర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి జీహెచ్‌ఎంసీ సర్కిల్-19 కార్యాలయంలో ఏఈ అవినాష్‌కు వినతిపత్రం అందజేశారు. వెంగళరావునగర్ కాలనీలోని డ్రగ్ కంట్రోల్ కార్యాలయం సమీపంలోని ఏ-65 వద్ద, సాయిదర్శిని టిఫిన్ సెంటర్ ఎదురుగా ప్రభుత్వ పాఠశాల వద్ద స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ట్రాఫిక్ విభాగం అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఏఈ హామీ ఇచ్చారని రవిశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆయన వెంట అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.రంగారావు, ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ వరహాలరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.సారంగారావు, కోశాధికారి లక్ష్మీకాంతరావు, తదితరులు ఉన్నారు.

వీధి శునకాలను పట్టుకోని సిబ్బంది



వీధి శునకాలను పట్టుకోవడానికి వచ్చిన వ్యాన్ వెనకాలే ఉన్న శునకాలు

వెంగళరావునగర్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): మధురానగర్ కాలనీలో వీధి శునకాల బెడద తీవ్రంగా ఉంది. కాలనీ సంక్షేమ సమితి ప్రతినిధులు, కాలనీవాసులు పలుమార్లు ఫిర్యాదు చేయడంతో వీధి శునకాలను పట్టుకునేందు జీహెచ్‌ఎంసీ డాగ్ స్క్వాడ్ బృందం శనివారం కాలనీకి వచ్చింది.పలు ప్రాంతాల్లో వారి ముందే శునకాలు తిరుగుతున్నా సిబ్బంది కిందికి దిగి వాటిని పట్టుకోవడం లేదని, వారు వాహనంలోనే కూర్చున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత విభాగం అధికారులు స్పందించి వీధి శునకాల బెడద తొలగించాలని స్థానికులు కోరారు.


అభివాదం చేస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘాల నేతలు

గ్రేటర్‌లో కల్లు కాంపౌండ్ల మూసివేతకు కుట్ర

● తెలంగాణ గౌడ సంఘాల నేతలు

పంజాగుట్ట, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్‌లో కల్లు గీత వృత్తి, కాంపౌండ్లను మూసివేతకు కుట్ర జరుగుతోందని తెలంగాణ గౌడ సంఘాల నేతలు ఆరోపించారు. గ్రామానికో మద్యం దుకాణాన్ని తెరవాలని ప్రభుత్వం చూస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘాల సమన్వయ వేదిక ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ గౌడ ఐక్య సాధన సమితి, కల్లు దుకాణాల సాధన సమితి అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ సమావేశంలో మాట్లాడుతూ జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని, ఈ నెల 18న ఆయన జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్‌పై పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో అనధికారికంగా మూసేసిన కల్లు దుకాణాలను 10 రోజుల్లో తెరిపించాలని, లేదంటే ఉమ్మడి జిల్లాల్లో యాత్ర చేస్తామని అన్నారు. ఇందిరా పార్కు వద్ద వేల మందితో మహా ధర్నా, లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయించింది.

వాటర్‌బోర్డు వెబ్‌సైట్‌లో సాంకేతిక సమస్యలు పరిష్కారం

హైదరాబాద్ సిటీ, ఆగస్టు2 (ఆంధ్రజ్యోతి): వాటర్‌బోర్డు వెబ్‌సైట్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యలు పరిష్కారమయ్యాయి. ఆన్‌లైన్ సేవలన్నీ శుక్రవారం రాత్రి నుంచే అందుబాటులోకి వచ్చాయి. స్టేట్ డాటా సెంటర్‌లో ఏర్పడిన సాంకేతిక లోపంతో వాటర్‌బోర్డులో ఆన్‌లైన్ సేవలు గురువారం సాయంత్రం నుంచి స్తంభించిన విషయం విదితమే. ప్రస్తుతం ఆన్‌లైన్ సేవలన్నీ పునరుద్ధరించడంతో నీటి ట్యాంకర్ల బుకింగ్, డెలివరీ, నీటిబిల్లుల చెల్లింపులు, నల్లా కనెక్షన్ల దరఖాస్తులు యథాతథంగా కొనసాగుతున్నాయి.

ఫాంహౌస్‌కు పరిమితమైన కేసీఆర్: సాయికుమార్

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ప్రతిపక్ష నేతగా బాధ్యతలను విస్మరించిన కేసీఆర్ ఫాంహౌస్‌కు పరిమితమయ్యారని రాష్ట్రఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఆరోపించారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ప్రతినెలా రూ. 2.75 లక్షలచొప్పున గడిచిన 18 నెలల కాలంలో రూ.49.5 లక్షలు తీసుకున్నారని పేర్కొన్నారు. శనివారం గాంధీభవన్‌లో సాయికుమార్ విలేకరులతో మాట్లాడారు. 18 నెలల కాలంలో కేసీఆర్ ఒకే ఒక్క రోజు అసెంబ్లీ ముఖం చూశారని అన్నారు. కనీసం వచ్చే అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లకైనా కేసీఆర్ హాజరై ప్రతిపక్ష నాయకునిగా పాత్ర పోషిస్తారని ఆశిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

నీట్ పరీక్ష కేంద్రాల వద్ద ఆంక్షలు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం ఎంబీఈఎంఎస్, నీట్ పీజీ పరీక్షలు జరుగనున్న సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద ఆంక్షలు అమలులో ఉంటాయని రాచకొండ కమిషనర్ ఓ ప్రకటనలో తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో 200 మీటర్ల పరిధిలో ఐదుకంటే ఎక్కువ మంది గుమిగూడటం, సమావేశాలు నిర్వహించడం చేయకూడదని తెలిపారు.

యూపీఎస్సీ పరీక్షలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్‌లో ఆదివారం జరిగే యూపీఎస్సీ పరీక్షలకు గ్రేటర్‌ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుందని గ్రేటర్ ఆర్టీసీ ఈడీ రాజశేఖర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు జరిగే పరీక్షలు రాసే అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా సర్వీసులు నడుపుతామని తెలిపారు. బస్టాండ్లు, ముఖ్య పాయింట్లలో ఆర్టీసీ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. బస్సుల సమాచారం కోసం కోఠి - 9959226160, రేతిఫైల్ బస్‌స్టేషన్ - 9959226154లో సంప్రదించాలని పేర్కొన్నారు.

ఆపరేషన్ ముస్కాన్‌లో
3,853 మంది పిల్లలను రక్షించిన పోలీసులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా సైబరాబాద్, రాచకొండ కమిషరేట్‌ల పరిధిలో 3,853 మంది పిల్లలను పోలీసులు రక్షించారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 1,374 మంది చిన్నారులను కాపాడారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 11 టీములుగా ఏర్పడిన అధికారులు 1,328 మంది బాలురు, 46 మంది బాలికలను కాపాడారు. రాచకొండ కమిషరేట్ పరిధిలో పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించిన అధికారులు 2,479 మంది చిన్నారులను వెట్టి నుంచి కాపాడారు. బాలలను పనుల్లో పెట్టుకున్న 530 మందిపై కేసులు నమోదు చేశారు. కాపాడిన చిన్నారుల్లో 2,353 మంది బాలురు, 126 మంది బాలికలు ఉన్నారు. చిన్నారులను వెట్టి చాకిరీ నుంచి కాపాడిన అధికారులను రాచకొండ సీపీ సుధీర్‌బాబు అభినందించారు.

అనారోగ్య పరిస్థితుల్లో విద్యార్థుల
హాజరుపై కఠినంగా ఉండొద్దు

● గీతాంజలి ఇంజనీరింగ్ కాలేజీకి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల అనారోగ్య కారణాలను, అందుకు సంబంధించిన ఆధారాలను పరిగణనలోకి తీసుకుని హాజరుశాతంపై నిర్ణయం తీసుకోవాలని ఇంజనీరింగ్ కాలేజీని హైకోర్టు ఆదేశించింది. తీవ్ర అనారోగ్యం వల్ల విద్యార్థుల హాజరు శాతం తగ్గితే కఠినంగా వ్యవహరించరాదని పేర్కొంది. తాను ఇంజినీరింగ్ మూడో సంవత్సరం (2024-25) సెకండ్ సెమిస్టర్ పరీక్షలు రాయకుండా కాలేజీ సర్క్యులర్ జారీ చేయడాన్ని సవాల్ చేస్తూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసరలోని గీతాంజలి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్)కి చెందిన బీటెక్ (సీఎస్ఈ) విద్యార్థిని కొండపర్తి మాన్విత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.శరత్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది టి.శ్రీకాంత్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. పరీక్ష రుసుము వసూలు చేసిన కాలేజీ, ఆమె అనారోగ్య కారణాలను, వైద్య సర్టిఫికెట్లను పరిగణనలోకి తీసుకోలేదన్నారు. పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినా పట్టించుకోకుండా 65 శాతం హాజరు లేదని 49 శాతమే ఉందంటూ పరీక్షలకు అనుమతించడం లేదని పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. ఆమెకు వ్యతిరేకంగా కాలేజీ జారీ చేసిన సర్క్యులర్‌ను కొట్టివేసింది. పరీక్షలు రాసేందుకు అనుమతించాలని కాలేజీకి, ఉన్నత విద్యాశాఖ అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది.


వెంకట సుబ్బారావుకు పురస్కారం ప్రదానం చేస్తున్న దత్తాత్రేయ, తదితరులు

నిస్వార్థ ప్రజాసేవకు ప్రతీక పింగళి వెంకయ్య

చిక్కడపల్లి, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య నిస్వార్థ ప్రజాసేవకు ప్రతీక అని హరియాణా రాష్ట్ర పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. వంశీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో శనివారం త్యాగరాయగానసభలో నిర్వహించిన కార్యక్రమంలో పింగళి వెంకయ్య 148వ జయంతి సందర్భంగా గోవిందరాజు వెంకట సుబ్బారావుకు పింగళి వెంకయ్య వంశీ జాతీయ పురస్కారాన్ని ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బండారు దత్తాత్రేయ మాట్లాడారు. భూదాన ఉద్యమంలో మద్యపాన నిషేధం అమలు కోసం ఉద్యమించిన వెంకట సుబ్బారావు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. కార్యక్రమానికి రాష్ట్రప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కేవీ రమణాచారి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పింగళి వెంకయ్య మనువడు నరసింహం, వంశీ రామరాజు, సాహితీకిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, సాహితీవేత్త డా.సుధాదేవి పాల్గొన్నారు.

ఆవుల చోరీ నిందితులను పట్టుకుంటాం

● నిందితుల ఆచూకీ తెలిసింది
● డీసీపీ రష్మి పెరుమాళ్


మీడియాతో మాట్లాడుతున్న డీసీపీ రష్మి పెరుమాళ్, టాస్క్‌ఫోర్స్ డీసీపీ సుధీంద్ర, అదనపు డీసీపీ శ్రీనివాస్

అడ్డగుట్ట, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : పశువుల దొంగతనం కేసుల్లో నిందితులను త్వరలో పట్టుకుంటామని నార్త్‌జోన్ డీసీపీ రష్మి పెరమాళ్, టాస్క్‌ఫోర్స్ డీసీపీ సుధీంద్ర, అదనపు డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. శనివారం నార్త్‌జోన్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో డీసీపీ మాట్లాడుతూ, సికింద్రాబాద్ మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెల 30న కొంత మంది ఆవులను దొంగిలించి వాహనంలో తీసుకెళ్లినట్లు ఫిర్యాదు అందిందన్నారు. నిందితుల ఆచూకీ తెలుసుకున్నామని త్వరలో అనుమానితులను పట్టుకుంటామన్నారు. గతంలో మార్కెట్, మారేడుపల్లి, రాంగోపాల్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇదే తరహాలో పశువులను ఎత్తుకెళ్లినట్లు డీసీపీ తెలిపారు. గతంలో పశువులను దొంగతనం చేసిన నిందితులను అరెస్టు చేశామని గుర్తు చేశారు. ఆ తర్వాత టాస్క్‌ఫోర్స్ డీసీపీ సుధీంద్ర మాట్లాడుతూ, ఈ కేసును సవాల్‌గా తీసుకుని 10 ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి నిందితులను గుర్తించామన్నారు. గతంలో 18 మందితో కూడిన రెండు గ్యాంగ్‌లను అరెస్టు చేసినట్లు తెలిపారు. అదనపు డీసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ, 2024లో ఒక గ్యాంగ్ ఇలాంటి తరహాలోనే పశువులను ఎత్తుకెళ్లారని, ఈ కేసులో అయూబ్, బాబాలను అరెస్టు చేశామన్నారు ఈ గ్యాంగ్ వందకు పైగా ఇలాంటి దొంగతనాలకు పాల్పడ్డారన్నారు. అయూబ్ ప్రస్తుతం జైలులో ఉన్నాడని, నిందితులు వాహనాన్ని మార్చి పశువుల దొంగతనం చేస్తారని వివరించారు.

శిథిలావస్థలో కింగ్స్‌వే పాఠశాల

కూల్చివేతలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించిన రంగనాథ్


కింగ్స్‌వే ప్రభుత్వ పాఠశాలను పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ రాష్ట్రపతి రోడ్డులోని చారిత్రక కింగ్స్‌వే ప్రభుత్వ పాఠశాలను హైడ్రా కమిషనర్ ఏవీ.రంగనాథ్ శనివారం పరిశీలించారు. వందేళ్లకు పైగా చరిత్ర ఉన్న ఈ పాఠశాల శిథిలావస్థకు చేరుకోవడంతో కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులతో మాట్లాడారు. పై నుంచి పెచ్చులూడి ప్రమాదకరంగా ఉందని నిర్ధారణకు వచ్చారు.

కింగ్స్‌వే పాఠశాల శిథిలావస్థకు చేరుకుందని, ప్రమాదకరంగా భావించి ఏడేళ్ల క్రితం నోటీసులు ఇచ్చినట్లు జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ డీడీ నాయక్, అసిస్టెంట్ టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ పావణి కమిషనర్‌కు వివరించారు. విద్యాసంవత్సరం వృథా కాకుండా, పిల్లలకు ప్రత్యామ్నాయ తరగతులు చూపించాలని పాఠశాల హెచ్.ఎం, ఎంఈవో ప్రసన్న కోరారు. పక్కనే ఉన్న మహబూబ్ స్కూల్ ట్రస్టుతో కమిషనర్ మాట్లాడి కొన్నాళ్లపాటు ఇక్కడ తరగతి గదులు కేటాయించాలని కోరారు. ఈ ప్రతిపాదనను పరిశీలిస్తామని హైడ్రా కమిషనర్‌కు ట్రస్టు ప్రతినిధులు తెలియచేశారు.

ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్, విద్యాధికారి దృష్టికి తీసుకెళ్లి వెంటనే పాఠశాల నిర్మాణం జరిగేలా చూస్తామని కమిషనర్ తెలిపారు. వచ్చే వారం సెలవులలో కూల్చివేతలు జరిపేలా చర్యలు తీసుకోవాలని హైడ్రా అధికారులను కమిషనర్ ఆదేశించారు.

ఐటీఐలను టెక్నాలజీ సెంటర్లుగా మార్చేందుకు ప్రణాళికలు

హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన


జాబ్ ఫెయిర్ ప్రారంభించి మాట్లాడుతున్న కలెక్టర్ దాసరి హరిచందన

రెజిమెంటల్ బజార్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం 65 ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. శనివారం సికింద్రాబాద్ అవినాష్ కాలేజీలో మహిళా వ్యాపార సంస్థ ఎఫ్ఐసీసీఐ లేడీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎఫ్ఎల్ఓ జాబ్ ఫెయిర్‌ను కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి సంస్థ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. యజమానులు తమ సంస్థలలో పనిచేసే ఉద్యోగులకు తమదే అనే భావన కల్పించే వాతావరణాన్ని కల్పించాలని దాంతో వ్యాపారం అభివృద్ధి చెందుతుందని అన్నారు. డీఈఈటీ డైరెక్టర్ రాజేశ్వర్ రెడ్డి డీఈఈటీ పోర్టల్, ఈఎల్ఐ స్కీమ్, ఈపీఎఫ్ఓ, పీఎల్ఐ స్కీమ్‌ల గూర్చి వివరించారు. జాబ్ మేళాలో 35 కంపెనీలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎల్ఓ మాజీ జాతీయ అధ్యక్షురాలు పింకీరెడ్డి, వైస్ చైర్‌పర్సన్ కామిని సరాఫ్, ప్రతిభాకుందా, డీఈఈటీ డైరెక్టర్ రాజేశ్వర్ రెడ్డి, శుభ్రా మహేశ్వరి, ప్రియ గజ్దార్, సుజితా చిత్యాలా తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు..కొనుగోలుదారులు ముగ్గురు అరెస్ట్


నిందితులతోపాటు పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): గంజాయి విక్రయిస్తున్న ఇద్దరితోపాటు కొనుగోలు చేస్తున్న మరో ముగ్గురిని నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్, కార్ఖానా పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 1.50 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రకు చెందిన గంజాయి స్మగ్లర్ మహమూద్ షేక్ జాలిల్ ఖురేషీ, బోయినపల్లికి చెందిన లవ్‌ప్రీత్ సింగ్‌లు కలిసి కార్ఖానా ప్రాంతంలో గంజాయి విక్రయాలు చేస్తున్నారు. వీరి దందాపై పక్కా సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ నిఘా పెట్టి గంజాయి విక్రయిస్తుండగా ఖురేషీ, లవ్‌ప్రీత్ సింగ్‌ను అరెస్ట్ చేశారు. వీరి వద్ద గంజాయి కొనుగోలు చేసేందుకు వచ్చిన బోయినపల్లికి చెందిన చందన జస్వంత్, హరీష్, సింగి శరత్‌లను కూడా అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి గంజాయి, 4 మొబైల్ ఫోన్లు, కారు, స్వాధీనం చేసుకున్నారు.

వృద్ధురాలిని బెదిరించి బంగారు నగలు చోరీ


వృద్ధురాలు సత్తెమ్మ

బౌద్ధనగర్, ఆగస్టు2 (ఆంధ్రజ్యోతి): ఇంట్లో ఒంటరిగా ఉంటున్న వృద్ధురాలిని బెదిరించి ఓ ఆగంతకుడు బంగారు నగలను దోచుకునిపోయిన ఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ అనుదీప్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రమేష్‌గౌడ్ వివరాల ప్రకారం.. సీతాఫల్‌మండి మేడిబావిలో గౌరీసదన్ అపార్ట్‌మెంట్ మొదటి అంతస్తులో సత్తెమ్మ(85) ఒంటరిగా ఉంటోంది. సత్తెమ్మ కుమార్తె, అల్లుడు అమెరికాలో ఉంటున్నారు. తల్లి సేఫ్టీ కోసం కుమార్తె ఇంట్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కేర్‌టేకర్‌గా ప్రసన్న అనే యువతిని వృద్ధురాలికి తోడుగా ఉంచింది. కారులో వృద్ధురాలిని బయటకు తీసుకువెళ్లడానికి డ్రైవర్ నాగరాజును పెట్టారు. శనివారం ఉదయం 8 ఓ గుర్తు తెలియని వ్యక్తి హెల్మెట్ పెట్టుకుని వృద్ధురాలి ఫ్లాట్‌లోకి ఇంటర్నెట్ మరమ్మతుల కోసం వచ్చానని తెలిపాడు. కేర్‌టేకర్ మరో గదిలో ఉండటాన్ని గమనించి ఆ గదికి గడియ పెట్టాడు. మంచంపై ఉన్న వృద్ధురాలి మెడలో నాలుగు తులాల బంగారు గొలుసు, చేతికున్న తులం బంగారు గాజును లాక్కొని పరారయ్యాడు. గదిలో ఉన్న సీసీ కెమెరాల డివైజ్‌ను తీసుకుని పోయాడు. కొద్దిసేపటి తర్వాత డ్రైవర్ రావటంతో సత్తెమ్మ విషయం తెలిపింది. గది గడియ తీసి కేర్‌టేకర్‌ను బయటకు తీసుకువచ్చాడు. వెంటనే వారు 100కు డయల్ చేయటంతో చిలకలగూడ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. క్లూస్ టీమ్ వేలిముద్రలు, ఆధారాలను నమోదు చేసుకుంది. ఘటనా స్థలాన్ని అడిషనల్ డీసీపీ నరసయ్య, ఏసీపీ శశాంక్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ అనుదీప్ సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. డ్రైవర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడి కోసం గాలిస్తున్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : శ్రీగణేష్


లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

మారేడుపల్లి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని వర్గాల వారు సద్వినియోగం చేసుకోవాలని కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. 20 మందికి మంజూరయిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే శనివారం పికెట్‌లోని తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల వైద్యానికి పెద్ద పీట వేస్తుందని, వారు వైద్య ఖర్చులకు ఇందులకు గురికావద్దనే ఉద్దేశ్యంతో పేదలకు అండగా నిలుస్తుందని, ఈపథకం పేదలకు వరం లాంటిదని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

మారేడుపల్లి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని మోండా డివిజన్ కాంగ్రెస్ నాయకులు సి.సంతోష్ యాదవ్ అధ్వర్యంలో రెజిమెంటల్ బజార్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకురాలు, సంతోషి మాత టెంపుల్ మాజీ సభ్యురాలు, భాగ్య, సోషల్ వర్కర్ సునంద, మారేడుపల్లికి చెందిన బీజేపీ నాయకులు సాయిలు తమ అనుచరులతో ఎమ్మెల్యే శ్రీగణేష్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి

సికింద్రాబాద్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): తిరుమలగిరిలోని క్రిస్టియన్ సిమెట్రీ స్థలాన్ని క్రైస్తవ కమ్యూనిటీకి అప్పగించాలని డిఫెన్స్ ఎస్టేట్ అధికారి దినేష్‌రెడ్డికి స్థానిక సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యుడు ఎన్.శ్రీగణేష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు కార్యాలయం ఆవరణలోని డీఈఓ కార్యాలయంలో ఆయనతో శ్రీగణేష్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తిరుమలగిరిలోని క్రైస్తవ సిమెట్రీ (శ్మశానవాటిక) స్థలాన్ని తమకు అప్పగించాలని ఎన్నో ఏళ్లుగా క్రైస్తవ పెద్దలు విజ్ఞప్తి చేస్తున్నా ప్రయోజనం కలగ లేదని శ్రీగణేష్ చెప్పారు. కాగా నియోజకవర్గంలోని పలు ఇతర సమస్యలపై డీఈఓతో శ్రీగణేష్ చర్చించారు. కంటోన్మెంట్ పాలక మండలి మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, కాంగ్రెస్ నాయకుడు సంకి రవీందర్‌లు సమావేశంలో పాల్గొన్నారు.

బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్: ప్రేమ్ కుమార్

బోయినపల్లి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేసిందని ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రేమ్ కుమార్ ముదిరాజ్ అన్నారు. నగరంలోని ఇందిరాపార్క్ వద్ద బీజేపీ ఓబీసీ మోర్చా మహాధర్నా నిర్వహించింది. ఈ నేపథ్యంలో బీజేపీ ఓబీసీ మోర్చా పిలుపు మేరకు మహాధర్నాలో పాల్గొనడానికి కంటోన్మెంట్ ఒకటవ వార్డు అధ్యక్షుడు రాకేష్ ఆధ్వర్యంలో శనివారం బోయినపల్లి నుంచి కార్యకర్తలు ధర్నా చౌక్‌కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ బీసీల పేరుతో రాజకీయం చేయాలని చూస్తోందని, తొమ్మిది మంది కార్పొరేషన్ చైర్మన్‌లను నియమిస్తే ఒక్క బీసీ నేతకు మాత్రమే అవకాశమిచ్చారని ఆరోపించారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే 42శాతం రిజర్వేషన్లు కేవలం బీసీలకు మాత్రమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీల హక్కులను ఎంఐఎం పార్టీ హరిస్తుందని, కాంగ్రెస్ కాలరాస్తోందని ఆరోపించారు.

సైబర్ నేరగాళ్ల చేతికి బ్యాంకు ఖాతాలు..
ఖాతాలు ఇచ్చిన ముగ్గురు విద్యార్థుల అరెస్ట్

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): చెడు అలవాట్లతో పాటు బెట్టింగ్ యాప్‌లో డబ్బులు పోగొట్టుకున్న విద్యార్థులు, అవసరాలు తీర్చుకునేందుకు బ్యాంకు ఖాతాలు తెరిచి సైబర్ నేరగాళ్లకు అప్పగిస్తున్నారు. నగరంలో డిజిటల్ అరెస్ట్ కేసులో దర్యాప్తు ప్రారంభించిన సైబర్ క్రైం పోలీసులు ముగ్గురు విద్యార్థులను అరెస్ట్ చేశారు. నల్గొండ జిల్లా అనుముల గ్రామానికి చెందిన కె.హేమంత్ రెడ్డి (21), నల్గొండ కంబాలపల్లికి చెందిన ఎం.యశ్వంత్ రెడ్డి (21), కార్ఖానాకు చెందిన ఎం.తరుణ్ (22) ముగ్గురు విద్యార్థులు. వీరు చెడు అలవాట్లకు బానిస కావడంతోపాటు బెట్టింగ్ యాప్‌లలో డబ్బులు పోగొట్టుకున్నారు. సైబర్ నేరగాళ్లతో సంబంధం పెట్టుకున్న వీరు కమీషన్ పద్ధతిన దాదాపు 40 బ్యాంకు ఖాతాలను సైబర్ నేరగాళ్లకు ఇచ్చారు. ధూల్‌పేట్ ప్రాంతానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగిని మనీ లాండరింగ్ కేసుల పేరుతో బెదిరించిన సైబర్ నేరగాళ్లు అతడి వద్ద నుంచి పలు దఫాలుగా రూ.6.50 లక్షలు వసూలు చేశారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న సైబర్ క్రైం అధికారులు అతడి బ్యాంకు ఖాతా నుంచి యశ్వంత్, హేమంత్, తరుణ్‌ల ఖాతాల్లో జమ అయినట్లు గుర్తించారు. కేసు దర్యాప్తులో భాగంగా వీరిని అరెస్ట్ చేశారు. డబ్బుల కోసం గుర్తు తెలియని వ్యక్తికి తాము పలు బ్యాంకుల్లో ఖాతాలు తెరిచి, వివరాలు ఇచ్చామని నిందితులు ఒప్పుకున్నారు,

మరో సైబర్ మోసం..
లింక్‌లు పంపి.. ఖాతా నుంచి డబ్బు కాజేసిన నేరగాళ్లు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): కరెంట్ బిల్లు కట్టాలంటూ ఏపీకే లింక్‌ను పంపిన సైబర్ నేరగాళ్లు నగరవాసి నుంచి డబ్బులు కాజేశారు. సికింద్రాబాద్ ప్రాంతానికి చెందిన సుధామ్ అగర్వాల్‌కు జూలై 28న సైబర్ నేరగాళ్లు ఫోన్ చేశారు. మీ కరెంట్ బిల్లు పెండింగ్ ఉందని, బిల్లు కట్టకుంటే కరెంట్ కనెక్షన్ కట్ చేస్తామని చెప్పారు. బిల్లుకు సంబంధించి లింక్‌తోపాటు పీడీఎఫ్ ఫైల్‌ను పంపారు. బిల్లును చూసేందుకు ప్రయత్నించగా.. సహకరిస్తామని వీడియో కాల్‌లో మాట్లాడారు. గంట వ్యవధిలో బ్యాంకు నుంచి డబ్బు వేరే ఖాతాలకు బదిలీ అయినట్లు సందేశాలు వచ్చాయి. దాంతో బాధితుడు సైబర్ క్రైం ఠాణాలో ఫిర్యాదు చేశారు.


మహిళలకు పసువుబొట్టు సారే అందజేస్తున్న కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి

కార్పొరేటర్ నివాసంలో వరలక్ష్మీ వ్రతం

అడ్డగుట్ట, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : శ్రావణ మాసం మొదటి శుక్రవారం పురష్కరించుకుని అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి నివాసంలో వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. శనివారం మహిళలకు పసువు కుంకుమ, సారెలను అందజేశారు. ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ డివిజన్ కార్పొరేటర్లు సామలహేమ, కంది శైలజ, మహిళలు పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ పూజలు


పుదీనా ఆకుల మాలలతో ప్రత్యేక అలంకారంతో స్వామి

బోయినపల్లి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : కంటోన్మెంట్ బోయినపల్లిలో ప్రసిద్ధి చెందిన వేంకటేశ్వర స్వామి ఆలయానికి శ్రావణ శనివారం భక్తులు పోటెత్తారు. ఉదయం 6 గంటల నుంచే స్వామి దర్శనం కోసం బారులు తీరారు. బోయినపల్లి ప్రాంతంతో పాటు, బాలానగర్, హస్మత్ పేట్, ఓల్డ్ బోయినపల్లి భక్తులు ఆరాధ్య దైవంగా కొలుచుకునే వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఏటా శ్రావణ మాస పూజలు నిర్వహిస్తూ శనివారం రోజున ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని వెండి కవచంతో ఆలంకరణ చేయగా గర్భగుడిలో పచ్చని తోరణాలతో పందిరివేసి వివిధ రకాల పూలతో ప్రత్యేక అలంకరణతో స్వామి వారు భక్తులకు దర్శనం ఇచ్చాడు.

లాలాగూడలో వృద్ధుడి అదృశ్యం


సోమయ్య


అడ్డగుట్ట, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : ఇంటి నుంచి బయటికి వెళ్లిన ఓ వృద్ధుడు అదృశ్యమైన ఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లాలాగూడ ప్రాంతానికి చెందిన సోమయ్య (65) గత నెల 27న ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లి తిరిగి రాలేదు. ఈ నాలుగు రోజులు బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో గాలించినా ఫలితం లేకపోయింది. వెంటనే కుమారుడు రమేష్ శనివారం లాలాగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న భానుకా నర్మదా మల్లికార్జున్

కంటోన్మెంట్‌లో వసతుల కల్పనకు కృషి : నర్మద

మారేడుపల్లి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : కంటోన్మెంట్ బోర్డు పరిధిలో సకల వసతుల కల్పనకు కృతనిశ్చయంతో పనిచేస్తున్నామని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ భానుకా నర్మదా మల్లికార్జున్ అన్నారు. శనివారం నాలుగో వార్డు పరిధిలోని సిండికేట్ బ్యాంక్ కాలనీలో కంటోన్మెంట్ బోర్డు నిధులు రూ.17 లక్షలతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఈ నిర్మాణం పట్ల హర్షం వ్యక్త చేస్తూ అలాగే తమ కాలనీలో నెలకొన్న సమస్యలను భానుక నర్మద దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం నర్మద మాట్లాడుతూ.. అతి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ వార్డు అధ్యక్షులు సచిన్ ఖాన్కే, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మరాఠబస్తీలో బోనాలు


నక్కా మధును ఆహ్వానిస్తున్న నాయకులు

అడ్డగుట్ట, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : తుకారాంగేట్ మరాఠబస్తీలో ఆదివారం జరిగే బోనాల పండుగకు ప్రత్యేక ఆహ్వానితుడిగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నక్కా మధుకు శనివారం మరాఠబస్తీ వాసి మహేష్ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను అందజేశారు.

తాగునీరు వృథా..!


వృథాగా మంచినీరు

అడ్డగుట్ట, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : తుకారాంగేట్ సంతోషి స్వీట్ హౌజ్ పక్కన ఉన్న మ్యాన్‌హోల్ నుంచి వృథాగా తాగునీరు ఏరులై పారుతోంది. ఒక వైపు కాలనీలో మంచినీళ్లు రాక ఇబ్బందులు పడుతుంటే మరో వైపు ఆ నీరు రోడ్డు పాలవుతోంది. స్థానికులు అనేక సార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.